క్లుప్తంగా

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న సుభాష్

ఎదులాపురం: మిషన్ భగీరథ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సుభాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భగీరథ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌సింగ్, నాయకులు నితిన్, రాజు, నారాయణ, రాజేశ్వర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం


కండువాలు కప్పుతున్న పాయల్ శంకర్

జైనథ్: ఆదిలాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. మండలంలోని జామిని గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల నాయకులు రాందాస్, లోక ప్రవీణ్‌రెడ్డి, సంతోష్, రమేశ్, కృష్ణ, ముకుంద్, కరుణాకర్‌రెడ్డి, మీరాబాయి, సురేశ్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గం


మల్లేశ్

ఇచ్చోడ: ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేశ్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా అరెల్లి మల్లేశ్, ప్రధాన కార్యదర్శులుగా జిలపెల్లి నవీన్, ఉప్పులేటి శీను, పాలెపు గణేశ్, ఉపాధ్యక్షులుగా బరుకుంటు సుభాష్, గైక్వాడ్ సూర్యకాంత్, గోంటిముక్కల ప్రేమేందర్, కార్యదర్శులుగా దుమల స్వామి, బొల్లరపు నందకిశోర్, కొత్తపల్లి రాజేశ్వర్, గాడిసెల మహేశ్, తరుడే శ్రీను, జన్నారపు సాయి, ఆరెపెల్లి సురేష్, ప్రచార కార్యదర్శులుగా గడ్‌వంద మోహన్, రొడ్డ రాజశేఖర్ ఎన్నికయ్యారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు

బోథ్: మండలంలోని కోట(కె) గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ మంగళవారం భూమి పూజ చేశారు. రూ. 20 లక్షల ఉపాధి హామీ నిధులతో భవనం నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఏఎంసీ చైర్మన్ రుక్మన్‌సింగ్, సర్పంచ్ పూజ సంగ్రామ్, ఎంపీటీసీ జమున రాజేశ్వర్, వైస్ ఎంపీపీ లింబాజి, సదానంద్, పోశెట్టి, సోమన్న, ముస్తాఫా, రాయలు, గంగారెడ్డి, శాస్త్రి, రావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రానికి మంజూరైన పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్, బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ప్రారంభించారు. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సర్పంచ్ సురేందర్, జెడ్పీటీసీ సంధ్యారాణి, ఎంపీపీ సజన్, తాహెర్, రాజు, లింబాజి, గంగారెడ్డి, రమణగౌడ్, మహిమూద్ పాల్గొన్నారు.

శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

బోథ్: గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ భీమేశ్ అన్నారు. మంగళవారం సాయంత్రం బోథ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. డీజే సౌండ్ విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. ఎస్సై రాము, సర్పంచ్ సురేందర్ యాదవ్, బీజేపీ, సీపీఐ నాయకులు వీడీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆమెకు అండగా..

- పోలీసుస్టేషన్లలో మహిళల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్
- గోప్యంగా ఫిర్యాదుదారుల వివరాలు

నేరడిగొండ: మహిళల సమస్యలు తెలుసుకుని వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఉమెన్స్ హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశారు. పోలీసుస్టేషన్‌కు వెళ్లాలంటేనే అదో రకమైన ఆందోళన మహిళల్లో ఉంటుంది. ఏదైనా సమస్య వస్తే స్టేషన్‌కు వెళ్లి తమ గోడును చెప్పుకొని పరిష్కరించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. మహిళా సిబ్బంది లేకపోవడంతో ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి. ప్రతీ డెస్క్‌లో మహిళా పోలీసు సిబ్బంది ఉండేలా వీటిని రూపకల్పన చేశారు. దీంతో మహిళలు అన్ని సమస్యలను చెప్పుకునేందుకు ఆస్కారం ఉంటుంది.

హెల్ప్‌డెస్క్‌లో మహిళా సిబ్బంది

మహిళలు పోలీసుస్టేషన్‌కు వచ్చి తమ సమస్యలు చెప్పుకునేందుకు జంకుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టారు. ప్రతీ పోలీసు స్టేషన్‌లో ఉమెన్స్ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అక్కడ మహిళా పోలీసులే ఉండేలా రూపకల్పన చేశారు. జిల్లాలోని పోలీసుస్టేషన్లలో వీటిని ఏర్పాటు చేశారు. ఒక్కో డెస్క్‌కు ఇద్దరు మహిళ పోలీసులను కేటాయించారు. వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. తమ సమస్యలను చెప్పుకునేందుకు స్టేషన్‌కు వచ్చే వారితో ఎలా వ్యవహరించాలి, వారిలో భయం పోగొట్టి సమస్యను ఎలా తెలుసుకోవాలనే దానిపై శిక్షణ ఇచ్చారు.

గోప్యంగా ఫిర్యాదుదారుల వివరాలు


మహిళా సహాయ కేంద్రంలో పోలీసు కానిస్టేబుల్ శైలజ

మహిళలు తమ సమస్యలను నిర్భయంగా చెప్పి న్యాయ సహాయం, కౌన్సెలింగ్, ఆశ్రయం, పునరావాసం సులభతరం చేయడానికి జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఉమెన్స్ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. స్టేషన్‌లోని ఓ ప్రత్యేక ప్రదేశంలో వీటిని ఏర్పాటు చేశారు. వారికి ఓ భరోసా ఈ హెల్ప్ డెస్క్ వద్ద లభిస్తుందని పోలీసులు చెబుతున్నారు. మహిళలు, యువతులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా ఈవ్‌టీజింగ్, వేధింపులు, బయటకు చెప్పుకోలేని సమస్యలను ఇక్కడ పరిష్కరించుకోవచ్చు. ఫిర్యాదుదారు మహిళ గౌరవానికి భంగం కలగకుండా, పేరు, వివరాలు బయటకు రాకుండా సమస్యను పరిష్కరించడం ఇక్కడి సిబ్బంది బాధ్యత. ఇంట్లో కుటుంబ సభ్యుల వేధింపులు (డొమెస్టిక్ వాయిలెన్స్), బాలికల రక్షణ, పోక్సో చట్టం కింద కేసులు, ప్రేమ పేరుతో మోసానికి గురికావడం వంటి తదితర సమస్యలకు ఇక్కడ సహాయం పొందవచ్చు.

నిర్భయంగా వచ్చి ఫిర్యాదు చేయాలి


సమస్యలు ఉన్న మహిళలు మరింత స్వేచ్ఛగా, నిర్భయంగా పోలీసు స్టేషన్‌కు వచ్చేలా చేయడమే ఈ ఉమెన్స్ హెల్ప్‌డెస్క్ ఉద్దేశం. మగ పోలీసులకు చెప్పుకోలేని సమస్యలను ఇక్కడి మహిళా సిబ్బందికి చెప్పి పరిష్కారం పొందవచ్చు. పోలీసులంటే అపోహలు పోగొట్టి మహిళల పట్ల సున్నితంగా ఉండటానికి, స్నేహపూర్వకంగా ఎలా వ్యవహరించాలో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కల్పించాం.

– సాయన్న, ఎస్సై, నేరడిగొండ

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి


మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

ఆదిలాబాద్‌టౌన్: మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మంగళవారం పుత్లీబౌళి అర్బన్‌హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రుల్లో ఎక్కువ శాతం పురుష వైద్యులు ఉండడంతో చాలా మంది మహిళలు తమ సమస్యలను చెప్పుకోలేకపోతున్నారన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా పేరిట మహిళ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదివరకు హమాలీవాడలో ఆరోగ్య మహిళా కేంద్రం ఏర్పాటు చేయగా, ప్రస్తుతం పుత్లీబౌళిలో ఏర్పాటు చేశామన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సాధన, మలేరియా నివారణ అధికారి శ్రీధర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జైనథ్: ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ కోరారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ మంగళవారం కనీసం 50 మంది మహిళలకు రొమ్ము, గర్భాశయ కాన్సర్, గర్భాశయంలో గడ్డలు, ఇతర వాటికి స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రారంభ దశలో వాటిని గుర్తించడంతో సరైన చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. మహిళలకు రుతు చక్రము స్క్రీనింగ్ టెస్ట్, రక్తహీనత లోపం ఉన్న వారికి పరీక్ష చేసి ఐరన్ టాబ్లెట్స్, చికిత్స అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి జైనథ్, గిమ్మ, బేల, సైద్‌పూర్ తదితర ప్రాంతాల పరిధిలోని మహిళలు తరలివచ్చారు. స్థానిక సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నైనత, గిమ్మ వైద్యాధికారి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


తాంసిలో సమ్మెకు మద్దతు తెలుపుతున్న వన్నెల అశోక్

తాంసి: తమ సమస్యలు పరిష్కరించడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడీ టీచర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మంగళవారం పర్యటించిన సందర్భంగా ఆయనకు వారు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు గంగమ్మ, విఠబాయి, భాగీర్థ, విజయలక్ష్మి, సరిత ఉన్నారు. కాగా, తాంసిలో చేపట్టిన అంగన్‌వాడీల సమ్మెకు టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు వన్నెల అశోక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మద్దతు తెలిపారు. సీపీఐ నాయకులు దేవిదాస్, సతీశ్, రాములు, సత్యనారాయణ ఉన్నారు. అలాగే భీంపూర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు సీపీఎం నాయకులు మద్దతు తెలియజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్ సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, అంగన్‌వాడీ ఉద్యోగులు మీరాబాయి, సుజాత, రేఖ తదితరులు ఉన్నారు.

ఇంద్రవెల్లి: స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజూ చేరింది. సుభద్ర, తదితరులు ఉన్నారు.

ఇచ్చోడ: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐసీసీ సభ్యుడు నరేశ్‌జాదవ్ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కుంరకోటేశ్వర్, నాగ్‌నాథ్‌అప్పా, కళ్లెం నారాయణరెడ్డి, కుంట ప్రవీణ్‌రెడ్డి, అసీఫ్‌ఖాన్, హైమాద్‌ఖాన్ ఉన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు బీజేపీ జాతీయ నాయకుడు శ్రీరాంనాయక్, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్ మద్దతు తెలిపారు. సమ్మెలో అంగన్‌వాడీల సంఘం జిల్లా కోశాధికారి రత్నమాల, ముక్త, పద్మ, సంగీత, కవిత, లక్ష్మి, స్వర్ణలత పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు


పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్

తాంసి: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు.అంతకుముందు 13 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజు, పంచాయతీరాజ్ డీఈ శివరాం, వైస్ ఎంపీపీ రఘు, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో భూమయ్య, ఏఈలు మజర్, కుందన్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, అరుణ్, వెంకన్న, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ(పెట్రోల్ బంక్)లో పనిచేయడానికి గిరిజన యువతి, యువకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జీసీసీ చైర్మన్ బాలాజీ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నొజిల్ వర్కర్లుగా పనిచేయడానికి యువకులు మండల కేంద్రంలోని జీసీసీ కార్యాలయంలో నేరుగా సంప్రదించాలన్నారు. వివరాలకు 93814 56623 సెల్ నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జగ్‌రాం అన్నారు. మంగళవారం కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో హైదరాబాద్ టాస్క్ శిక్షకుల ద్వారా ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమానిన నిర్వహించారు. శిక్షకుడు రఘుతేజ విద్యార్థులకు మెలకువల గురించి వివరించారు. వాటికి సంబంధించిన విధి విధానాలను తెలియజేశారు. లెక్చరర్లు శ్రీనివాస్, రఘునాథ్, సంతోష్ కుమార్, అనిత, నర్సింగ్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మినీ అంగన్‌వాడీ కేంద్రాల అప్‌గ్రేడ్‌పై హర్షం


జీఓ కాపీ అందుకుంటున్న అధ్యక్షురాలు రాధ

ఆదిలాబాద్‌టౌన్: మినీ అంగన్‌డీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల టీఎన్‌జీఓ అనుబంధ సంఘం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాధ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సంఘ బాధ్యులతో హైదరాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హోళికేరీలను కలిశారు. ప్రభుత్వ నిర్ణయంపై కృతజ్ఞతలు తెలియజేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయా సమస్యలు పరిష్కరించాలని ఆమె వారి దృష్టికి తీసుకెళ్లారు. 65 ఏళ్లకు ఉద్యోగ విరమణ కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉద్యోగ విరమణ పొందే అంగన్‌వాడీలకు రూ.లక్ష, హెల్పర్లకు రూ.50వేలు అందజేస్తూ జీఓ విడుదల చేశారని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచుతాం


పార్టీలో చేరిన అవ్వతో విజయసంకేతం చూపుతున్న శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ భూములను ప్లాట్లుగా చేసి పేద ప్రజలకు పంపిణీ చేస్తామని పార్టీ నాయకుడు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని కేఆర్‌కే కాలనీలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వార్డు నెంబర్ 7, 8కి చెందిన పలువురు కాలనీవాసులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే కైలాస్‌నగర్ కాలనీవాసులు ప్రజాసేవ భవన్‌లో కాంగ్రెస్‌లో చేరగా, కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అంతకు ముందు కేఆర్‌కే కాలనీకి చేరుకున్న ఆయన్ను పార్టీ శ్రేణులు, కాలనీవాసులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్య తీసుకోవాలి

ఇంద్రవెల్లి: ఆదిలాబాద్ జిల్లా బేల మండలం కోగ్దూర్ గ్రామానికి చెందిన నింసాత్కర్ ప్రశాంత్‌కు చెందిన ఇంటి స్థలాన్ని ఆక్రమించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దళితవర్గానికి చెందిన ప్రశాంత్ స్థలాన్ని కొందరు కావాలనే ఆక్రమించారన్నారు. నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి వాగ్మారే కామ్‌రాజ్, కోశాధికారి కాంబ్లే సునీల్, భీంఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్‌వాగ్ దత్తా, భారతీయ బౌద్ధ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావ్, మాజీ ఎంపీటీసీ భవాలే సత్యానంద్, నాయకులు రాందాస్, సూర్యకాంత్, రాష్ట్రపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

కేసీఆర్, రామన్న ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలో బంజార భవన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేయడం పట్ల బంజార సమాజం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ఫ్లెక్సీలకు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. పరస్పరం మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. కౌన్సిలర్ పవన్‌నాయక్, సంఘం నాయకులు సురేష్ నాయక్, బలిరాం జాదవ్, కృష్ణ జాదవ్, విశాల్, శ్యామ్, ప్రకాశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.


క్షీరాభిషేకం చేస్తున్న సంఘం సభ్యులు

సఖీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: బాధిత మహిళలు, యువతులు సఖీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సఖీ కేంద్రం కౌన్సిలర్ లావణ్య కోరారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మిపారామెడికల్, విద్యార్థి కళాశాలల్లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైన వేధింపులకు గురిచేస్తే సఖీ కేంద్రం, 181, డయల్ 100, 1098కు సమాచారం అందించాలన్నారు. సఖీ ద్వారా కౌన్సెలింగ్, న్యాయ సలహాలు, వైద్యసేవలు, పోలీసు సహాయం, తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మహిళా చట్టాలు, గృహ హింస, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, సైబర్‌క్రైమ్, సామాజిక స్పందన తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో సుకన్య తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న లావణ్య

సంక్షిప్త వార్తలు

బీఆర్ఎస్‌లో చేరిక

బోథ్: మండలం పార్టీ(కే) గ్రామంలో పలు పార్టీల నాయకులు ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వార్డ్ మెంబర్ విజయ్‌సింగ్, సంతోష్, పూనమ్ సింగ్, తదితరులు పార్టీలో చేరారు.

ఆసుపత్రి భవనం పనులు పరిశీలన

బోథ్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 100 పడక గదుల ఆసుపత్రి భవనాన్ని బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరాతీశారు. సూపరింటెండెంట్ రవీంద్ర ప్రసాద్, సర్పంచ్ సురేందర్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు డా.సంధ్యారాణి ప్రసాద్, నేరడిగొండ ఎంపీపీ సజన్, ఆత్మ చైర్మన్ సుభాష్,,శివారెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: చిన్న బుగ్గారం గ్రామానికి చెందిన రాథోడ్ వందన ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

ఇంద్రవెల్లి: దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడు సోయం రాందాస్ అన్నారు. మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించి ఈవో సంజీవ్‌రావుకు వినతిపత్రం అందించారు. దోమకాటుతో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలుతాయన్నారు. దోమల నివారణకు బ్లీచింగ్, శానిటేషన్ పనులు చేపట్టాలన్నారు.

హామీలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

తాంసి: ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. పార్టీ 75వ వార్షికోత్సవం సందర్భంగా తాంసిలో నాయకులతో కలిసి ప్రభాకర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వన్నెల ఎల్లన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

తలమడుగు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అవార్డు గ్రహీత తలమడుగు మండలం ఖోడద్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి.వెంకన్నను ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ తన నివాసంలో మంగళవారం సన్మానించారు. ఉపాధ్యాయులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.

14న నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

బోథ్: ఇచ్చోడలోని అభినందన ఫంక్షన్ హాల్‌లో ఈనెల 14న కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకుడు చంటి తెలిపారు. ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాథోడ్ ప్రకాశ్, డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ హాజరవుతారని పేర్కొన్నారు.

ముద్ర లోన్ మేళాకు స్పందన

ఉట్నూర్‌రూరల్: ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఉట్నూర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉట్నూర్‌లో నిర్వహించిన ముద్ర లోన్ మేళాకు స్పందన లభించింది. ఏప్రిల్ 1 నుంచి కుట్టుమిషన్, మగ్గం వర్క్ , బ్యూటీపార్లర్, అగర్‌బత్తి తయారీ, టూవీలర్ మెకానిక్ శిక్షణ తీసుకున్న ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన 150 మంది హాజరయ్యారు. ఆయా యూనిట్ల స్థాపన కోసం వారు దరఖాస్తులు సమర్పించినట్లు డైరెక్టర్ లక్ష్మణ్ తెలిపారు.

నేడు ఇచ్చోడలో పర్యటన

ఇచ్చోడ: బీఆర్ఎస్ బోథ్ అసెంబ్లీ అభ్యర్థి అనిల్ జాదవ్ బుధవారం ఇచ్చోడ మండలంలోని బోరిగామ, కామగిరి, జున్ని, గాంధీనగర్ గ్రామాల్లో పర్యటించనున్నట్లు ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి తెలిపారు. ఉదయం 7.30 గంటలకు బోరిగామకు చేరుకుని అక్కడి హన్మన్ ఆలయంలో పూజలు చేస్తారని పేర్కొన్నారు. అక్కడి నుంచి కామగిరి, జున్ని, గాంధీనగర్‌లో పర్యటిస్తారని తెలిపారు.

రథానికి స్వాగతం


నేరడిగొండ: టీటీడీ ఆధ్వర్యంలో దుర్గా ప్రసాద్ స్వామిజీ శ్రీ హనుమాన్ దీక్షా పీఠాధిపతుల అధ్యక్షతన కోటి హనుమాన్ చాలీసా పారాయణ రథానికి మంగళవారం మండలంలోని నారాయణపూర్ గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఊరేగింపు అనంతరం ఆలయం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. పలు గ్రామాల మీదుగా ఈ యాత్ర కొనసాగింది.